
# వరంగల్ ఖ్యాతిని చాటిన 'శ్రీ వెంకటేశ్వర కన్స్ట్రక్షన్స్'

- బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా జాతీయ స్థాయి గుర్తింపుపై హర్షం
- ఎల్వీజీ జాతీయ అధ్యక్షులు పింగళి వెంకటేశ్వర రావు

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి (పి. సైదులు),మార్చి1:** పూర్వ వరంగల్ వైభవం నేడు సరికొత్త శిఖరాలను అధిరోహిస్తోంది.నిర్మాణ రంగంలో వస్తున్న మార్పులు, సుస్థిర ప్రణాళికలు వరంగల్‌ను దేశపటంలో ప్రతిష్టాత్మక నగరంగా నిలబెడుతున్నాయి అని ప్రముఖులు ఎల్వీజీ జాతీయ అధ్యక్షులు పింగళి వెంకటేశ్వర రావు కొనియాడారు.నగరానికి చెందిన ప్రముఖ నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర కన్స్ట్రక్షన్స్‌కు జాతీయ స్థాయి గౌరవం లభించిన నేపథ్యంలో ఆయన ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. **నాణ్యతకు దక్కిన గౌరవం:** ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (బిఎఐ) దేశవ్యాప్తంగా ఉన్న నిర్మాణ సంస్థలను పరిశీలించి అత్యుత్తమ సంస్థలలో ఒకటిగా శ్రీ వెంకటేశ్వర కన్స్ట్రక్షన్స్‌ను గుర్తించి సత్కరించడం హర్షణీయమన్నారు.ఇది కేవలం ఒక సంస్థకు దక్కిన గౌరవం మాత్రమే కాదని మన వరంగల్ ప్రాంతానికే గర్వకారణమని పేర్కొన్నారు. సంస్థ పాటిస్తున్న నాణ్యత,నిబద్ధత,పారదర్శకత, విశ్వసనీయతకు ఈ అవార్డు నిదర్శనమని ఆయన కొనియాడారు. **రవీందర్ రెడ్డి నాయకత్వానికి ప్రశంసలు:** సంస్థ విజయ యాత్రలో కీలక పాత్ర పోషిస్తున్న క్లబ్ కార్యదర్శి రవీందర్ రెడ్డి పనితీరును ఎల్వీజీ జాతీయ అధ్యక్షులు పింగళి వెంకటేశ్వర రావు ప్రత్యేకంగా ప్రస్తావించారు.రవీందర్ రెడ్డి దూరదృష్టి, క్రమశిక్షణ, కష్టపడే తత్వం వల్లే ఈ విజయం సాధ్యమైంది అని అన్నారు.ప్రతి ప్రాజెక్ట్‌ను ఒక ప్రమాణంగా తీర్చిదిద్దుతూ ఆయన సంస్థను అగ్రపథంలో నడిపిస్తున్నారు అని పేర్కొన్నారు.ఇలాంటి సమర్థవంతమైన నాయకత్వం మన ప్రాంతానికి ఒక వరం అని కొనియాడారు. వ్యక్తిగత ప్రయోజనాల కంటే సామూహిక గౌరవానికి పెద్దపీట వేస్తూ వరంగల్ పేరును దేశవ్యాప్తంగా విస్తరింపజేస్తున్న రవీందర్ రెడ్డి కి వారి బృందానికి ఆయన హృదయపూర్వక అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో ఈ సంస్థ మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించి వరంగల్ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని ఆకాంక్షించారు.



## యువకులు క్రీడల్లో రాణించాలి

- బోడుప్పల్ మాజీ మేయర్ తోటకూర అజయ్





**తొలి అక్షరం/ మేడిపల్లి/ మార్చి 01:** యువకులు చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా క్రీడలపై దృష్టి సారించి రాణించాలని బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ అన్నారు. మేడ్చల్ జిల్లా బోడుప్పల్ అశోక్ నగర్ కాలనీలో ఏర్పాటు చేసిన పిక్ బాల్ కోర్టును మాజీ డిప్యూటీ మేయర్ కిషోర్ గౌడ్ కోర్టు నిర్వాహకులు ప్రవీణ్ రెడ్డి, ప్రకాష్ రెడ్డిలతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ మేయర్ మాట్లాడుతూ.. యువత క్రీడల పట్ల ఆసక్తి పెంపొందించుకోవడం ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుందని తెలిపారు. కాలనీల్లో అన్ని సదుపాయాలతో ఇటువంటి కోర్టులను ఏర్పాటు చేయడం శుభ పరిణామమని, సమాజంలో క్రీడా స్ఫూర్తిని పెంపొందిస్తాయని అన్నారు. నాయకులు రాహుల్ యాదవ్, బొమ్మక్ కళ్యాణ్, పొన్నం తరుణ్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డిని కలిసిన కార్పొరేటర్ తోట వెంకటేశ్వర్లు,సాంబ పస్తం





**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో,తొర్రూర్ ప్రతినిధి(సాంబ పస్తం),మార్చి1:** హన్మకొండ బాలసముద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పక్ష నేత, 10వ డివిజన్ కార్పొరేటర్ తోట వెంకటేశ్వర్లు వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డిని ఆదివారం కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.ఈ సందర్భంగా డివిజన్ వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులు, ప్రజా సమస్యలపై ఎమ్మెల్యేతో చర్చించారు. అదేవిధంగా తొలి అక్షరం దినపత్రిక రాష్ట్ర బ్యూరో,తొర్రూర్ ప్రతినిధి,ప్రముఖ అనువంశిక ఆయుర్వేద వైద్యులు పస్తం సాంబ కూడా ఎమ్మెల్యే నాయినిని మర్యాదపూర్వకంగా కలిశారు. నియోజకవర్గంలో ఆయుర్వేద వైద్య సేవలు, జర్నలిస్టుల సమస్యల గురించి పలు అంశాలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు.ప్రజాప్రతినిధులు ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ, సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆకాంక్షించారు.

## బస్సు సౌకర్యం కాలనీవాసులకు వరం: చిగురు రేణుక రవికుమార్ ముదిరాజ్



**తొలి అక్షరం /మేడిపల్లి /మార్చి 01:** మేడ్చల్ జిల్లా బోడుప్పల్ సర్కిల్ 11వ డివిజన్ పరిధిలోని సూరజ్ నగర్ ప్రాంతానికి ఆర్టిసి బస్సు సౌకర్యం కల్పించడం స్థానిక ప్రజలకు వరంగా మారుతుందని సీనియర్ టిఆర్ఎస్ నాయకులు చిగురు రేణుక రవికుమార్ ముదిరాజ్ అన్నారు. ఆదివారం సూరజ్ నగర్ కాలనీ నుంచి బోడుప్పల్ మీదుగా సికింద్రాబాద్ వరకు ఆర్టీసీ సిటీ బస్సులను ప్రారంభించారు.వారు మాట్లాడుతూ సూరజ్ నగర్ నుంచి సికింద్రాబాద్‌కు ప్రతిరోజూ వందలాది మంది ఉద్యోగులు, విద్యార్థులు, చిన్న వ్యాపారులు, మహిళలు ప్రయాణం చేస్తారని, కానీ ఇక్కడి నుంచి బస్సు సౌకర్యం లేకపోవడంతో వారంతా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు. తమ ఇబ్బందులను ఆర్టీసీ అధికారులకు తెలపడంతో స్పందించిన అధికారులు తమ కాలనీ నుంచి బస్సు సౌకర్యాన్ని ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు. కాలనీవాసులు సైతం ఈ బస్సు సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకొని సౌకర్యవంతంగా ప్రయాణించాలని కోరారు.

## మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్‌ని పరామర్శించిన బంజరు పల్లి సర్పంచ్ భూక్య రమేష్ రాథోడ్, కాంగ్రెస్ నాయకులు



**తొలి అక్షరం/నెక్కొండ మార్చి 1:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలో ఇటీవల ప్రమాదవశాత్తు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్ వారి కాలు గాయం అయినందున వారిని పరామర్శించిన బంజరపల్లి సర్పంచ్ రమేష్ రాథోడ్ మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు రాజు,మిట్టు,తిరునాల్,రాజ్ కుమార్,భాస్కర్,గణేష్,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి వీడ్కోలు సమావేశంలో విద్యార్థిని, విద్యార్థుల మనోగతం

- పాఠశాల ప్రధానోపాధ్యాయులు అక్కినపల్లి సతీష్ కుమార్



**తొలి అక్షరం/ పర్వతగిరి మార్చి 1:** వరంగల్ జిల్లా పర్వతగిరి మండల కేంద్రంలోని విజ్ఞాన భారతి విద్యాలయంలో పదవ తరగతి విద్యార్థిని, విద్యార్థుల వీడ్కోలు సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అక్కినపల్లి సతీష్ కుమార్ మరియు విద్యార్థిని విద్యార్థుల మనోగదాన్ని మరియు పాఠశాల సంవత్సరం మొత్తంలో జరిగినటు వంటి మధురానుభూతులను పంచుకోవడం జరిగింది. పదో తరగతి విద్యార్థిని లు పాత సంవత్సరంలో ఉండే రికార్డును మారుస్తామని, ఉత్తమ మార్కుల తోటి మండలంలో ప్రతిభ కనబరుస్తామని, వీడ్కోలు సమావేశంలో వారి యొక్క మనోగదాన్ని తెలియజేయడం జరిగింది , ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు అక్కినపల్లి సతీష్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు వారు భవిష్యత్తులో బహుతవ్యాన్ని దృష్టిలో పెట్టుకొని మంచి ఉద్యోగాలను సాధించి మళ్లీ పాఠశాల దినోత్సవంలో భాగంగా గెస్టులుగా రావాలని కోరుకోవడం జరిగింది. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

## ఎమ్మెల్యే వేములకు కృతజ్ఞతలు తెలిపిన తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల కమిటీ రామన్నపేట







**తొలి అక్షరం/రామన్నపేట మార్చ్ 1:** రామన్నపేట మండల తెలంగాణ ఉద్యమకారుల ఫోరం కమిటీ ఆధ్వర్యంలో ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులకు ప్రత్యేక కమిటీ వేసి వారికి న్యాయం చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం నుంచి మంత్రి పొన్నం ప్రభాకర్ పిసిసి ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ ప్రకటించడం చాలా ఆనందకరమైన విషయమని రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ ఇచ్చిన పిలుపుమేరకు ప్రతి నియోజకవర్గంలో రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలపాలని ఇచ్చిన పిలుపుమేరకు రామన్నపేట ఉద్యమకారుల ఫోరం మండల కమిటీ నుంచి స్థానిక శాసనసభ్యులు వేముల వీరేశం కి కృతజ్ఞతలు తెలుపుతూ కమిటీ తరపున సాల్వాతో సత్కరించి వినతి పత్రం అందజేయడం జరిగినది ఉద్యమకారులకు 250 చదరపు గజాల స్థలంతో పాటు 25 వేల రూపాయల పింఛన్ గుర్తింపు కార్డులు ఇవ్వాలని వినతి పత్రం అందజేయడం జరిగినది అందుకు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి ఉద్యమకారులకు తగిన న్యాయం చేస్తానని హామీ ఇవ్వడం జరిగినది ఇట్టి అంశాన్ని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి తెలంగాణ ఉద్యమంలో పోరాటం చేసిన వారిని అమరులు అయిన వారి కుటుంబ సభ్యులకు న్యాయం చేస్తామని తెలుపడం జరిగినది ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షులు నోముల శంకర్ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర నాయకులు రెబ్బాసు రాములు ఉద్యమ నాయకులు బొడ్డుపల్లి లింగన్న డాక్టర్ నకిరేకంటి అశోక్ కుమార్ గడ్డం యాదగిరి నక్క శంకరయ్య మందడి.రవీందర్ రెడ్డి ఏలూరు రవి ఏలే. హరికృష్ణ బెడుద.లింగం మధ్య గల. నరసింహ వంగాల. యాదయ్య దోమల యాదయ్య దోమల ముత్తయ్య ఎర్ర యాదయ్య పెండెం రవీందర్ తదితరులు పాల్గొన్నారు

## సంస్మరణ దినోత్సవం



**తొలి అక్షరం/రామన్నపేట మార్చ్ 1:**నీర్నెముల గ్రామంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు నోముల చిరంజీవి ఆధ్వర్యం లో మాదిగ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా ఎస్సీ వర్గీకరణ పోరులో అసువులు బాసిన మాదిగ అమరవీరులకు నివాళులు అర్పించడం జరిగింది ఈ కార్యక్రమం లో నోముల క్రిష్ణ నోముల ప్రవీణ్ నోముల యాదగిరి వినయ్ శివాజీ, ముకేశ్,అరుణ్, మాలిఖార్జున్, చరణ్, పాల్గొన్నారు

## క్రీడాకారులకు జెర్సీల అందజేత





**తొలి అక్షరం/రామన్నపేట మార్చ్ 1:** ఇంద్రపాలనగరం గ్రామం లో తేది ఫిబ్రవరి 28 నుండి మార్చి 2 వ తేది వరకు నిర్వహిస్తున్న 45వ తెలంగాణా స్టేట్ లెవెల్ సబ్ జూనియర్ బాయ్స్ ఇంటర్ డిస్ట్రిక్ట్ షూటింగ్ బాల్ క్రీడాకారులకు జెర్సీ లు ఇచ్చి మ్యాచ్ లను ప్రారంభించిన గర్ధాస్ విక్రమ్ సర్పంచ్ లి సొంత ఖర్చులు తో క్రీడాకారులకు భోజనాల ఏర్పాట్లు వసతి ఏర్పాట్లు చేయడం తో సర్పంచ్ ని సన్మానించారు.ఈ కార్యక్రమం లో వార్డ్ మెంబెర్ లు ఉపసర్పంచ్ నల్ల జయసుధ స్వామి, వరికుప్పల స్వామి, చిన్నలచ్చి శంకరమ్మ,రేపాక యాదయ్య,పుట్టలలక్ష్మమ్మ ముత్యాలు, కంబాలపల్లి సత్తయ్య ,కప్పల మంగమ్మ రాజు,షూటింగ్ బాల్ క్రీడాకారులు నిర్వాహకులులి, గ్రామ సీనియర్ నాయకులుమందడి శ్రీధర్ రెడ్డి, ఈర్లపల్లి మల్లయ్య, మంటి లింగస్వామి, నల్ల భాస్కర్, చిన్నపాక శ్రీనివాస్, బాలు, గర్ధాస్ శ్రీకాంత్,లిగ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తలకు అండగా ఉంటా...: దైద రవీందర్



**తొలి అక్షరం/రామన్నపేట మార్చ్ 1:** కట్టంగూర్ మండలం కేంద్రానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఉట్కూరి శ్రీనివాస్ మాతృమూర్తి ఉట్కూరి తిరుపతమ్మ మృతి చెందడంతో వారి మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన దైద రవీందర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిఈ కార్యక్రమంలోనకిరేకల్ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గార్లపాటి రవీందర్ రెడ్డి, కట్టంగూర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చెరుకు యాదగిరి,నరేష్, విజయ్, సైదులు ,శేఖర్ మరియు తదితరులు పాల్గొన్నారు.


## ప్రజలు చూపిన ఔన్నత్యానికి ధన్యవాదాలు

● అన్ని రంగాలలో అభివృద్ధికి కృషి



**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో మార్చి 01:** వార్డు ప్రజలు తన పట్ల చూపున ఔన్నత్యానికి ధన్యవాదాలు అని వార్డ్ కౌన్సిలర్ చిట్యాల జనార్ధన్ అన్నారు. ఇటీవల పురపాలక సంఘానికి జరిగిన ఎన్నికల్లో పురపాలక సంఘ పరిధిలోని 12వ వార్డు ప్రజలు, అభిమానులు, శ్రేయోభిలాషులు రెండవ పర్యాయం వార్డు కౌన్సిలర్ గా చిట్యాల జనార్ధన్ ను అంబేద్కర్ కాలనీలో ఆదివారం ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా చిట్యాల జనార్దన్ మాట్లాడుతూ రెండవసారి మున్సిపల్ ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలిపించినందుకు 12వ వార్డ్ ప్రజలకు పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. రెండోసారి గెలిపించినందుకు ఇంకా మరింత బాధ్యతతోటి 12వ వార్డ్ అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని చెప్పి ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.

## జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలి



**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో మార్చి 01:** వర్కింగ్ జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి చొరవ చూపరని దళిత వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ నాయకులు జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ కోరారు. జిల్లాకు బదిలీపై వచ్చిన నూతన జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ ను శనివారం దళిత వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కటుకూరి ప్రసాద్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు కలెక్టర్ కు తమ సమస్యలు తెలియజేస్తూ అనేక ఏండ్లుగా వర్కింగ్ జర్నలిస్టులుగా పనిచేస్తూ ప్రభుత్వపరంగా వచ్చే రైతులు తమకు చెందినదని తెలిపారు. జిల్లా కలెక్టర్ గా తమరు మా యొక్క అపరిష్కృత సమస్యలు పరిష్కారానికి చెరుచూపాలని కోరారు. కలెక్టర్ కలిసిన వారిలో దళిత వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ నాయకులు సిరిపంగి నాగేశ్వరరావు, ధర్మారపు శ్రీనివాస్, చింతకుంట్ల ఏకాంబరం, వల్లందాస్ సుధీర్, ఈసంపల్లి సాయికుమార్, కొత్తపెల్లి కిషోర్, తదితరులు ఉన్నారు.

## సమాజంలో అందరూ సోదరభావంతో మెలగాలి

**మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్**

**బీఆర్ఎస్ మండల అధ్యక్షులు సయ్యద్ హాఫీజ్**

**ఆధ్వర్యంలో ఘనంగా ఇఫ్తార్ విందు**



**తొలి అక్షరం/షాద్ నగర్, మార్చి01 :** జిల్లేడు చౌదరిగూడ మండలకేంద్రంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు సయ్యద్ హాఫీజ్ ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ పాల్గొన్నారు. పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ముస్లిం సోదరులతో కలిసి ఉపవాస విరమణ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బీఆర్ఎస్ పార్టీ ఎప్పుడూ సర్వమత సమానత్వానికి కట్టుబడి ఉంటుందని, నియోజకవర్గంలో సామరస్య వాతావరణాన్ని మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తామని తెలిపారు. అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతే తమ లక్ష్యమని, మైనారిటీ సోదరుల సంక్షేమం కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నో పథకాలు అమలు చేసిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని సర్పంచులు, మాజీ ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, ముస్లిం మత పెద్దలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# షాద్‌నగర్‌లో నూతన మున్సిపల్ పాలకవర్గానికి "గౌడ సోదరుల" ఘన సన్మానం

● ప్రభుత్వ పథకాలు అర్హులైన పేదలకు చేరేలా చర్యలు తీసుకోండి



**తొలి అక్షరం/షాద్ నగర్,మార్చి01:** షాద్‌నగర్ పట్టణంలో నూతనంగా ఎన్నికైన మున్సిపల్ పాలకవర్గానికి గౌడ సోదరులు ఘన సన్మానం నిర్వహించారు.ఆదివారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అందే మోహన్, 13వ వార్డు కౌన్సిలర్ రిజ్వానా ముబారక్ అలీఖాన్,18వ వార్డు కౌన్సిలర్ జమాల్‌పూర్ సంతోషి బాయ్ చందులాల్, 25వ వార్డు కౌన్సిలర్ పెంటయ్య, 6వ వార్డు కౌన్సిలర్ రాజు నాయక్‌లను శాలువాలు కప్పి సత్కరించారు.ఈ సందర్భంగా పోలేపల్లి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ... ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన పేద ప్రజలకు సమర్థవంతంగా చేరేలా ప్రజాప్రతినిధులు కృషి చేయాలని సూచించారు. ముఖ్యంగా 28వ వార్డులో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు చేయించేందుకు ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరారు.మురుగు కాలువల నిర్మాణం, వీధుల రోడ్ల అభివృద్ధి, సీజనల్ వ్యాధుల నివారణకు దోమల మందుల పిచికారీ వంటి పనులు



సమర్థవంతంగా చేపట్టాలని సూచించారు. పారిశుద్ధ్య కార్యక్రమాలను క్రమం తప్పకుండా పర్యవేక్షించి పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు.అలాగే వార్డులోని దివ్యాంగులు, వృద్ధులకు నూతన పెన్షన్లు మంజూరు అయ్యేలా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. ప్రజా సమస్యలను తక్షణమే పరిష్కరించడం ద్వారా ప్రజల్లో విశ్వాసం పెంపొందించుకోవాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో షాద్‌నగర్ గౌడ సోదరులు శ్రీనివాస్ గౌడ్, జి. శ్రీనివాస్ గౌడ్, రవీందర్ గౌడ్, మల్లేష్ గౌడ్, జగన్ గౌడ్, శేఖర్ గౌడ్‌తో పాటు బీసీ జనసేన జాతీయ అధ్యక్షుడు కత్తి శేఖర్ అప్ప తదితరులు పాల్గొన్నారు.

# ఇఫ్తార్‌లో సామరస సందడి!: షాద్‌నగర్ ఎమ్మెల్యే శంకర్

● ముస్లింలకు కాంగ్రెస్ అండ ● ఖర్జూరాలతో ఉపవాస విరమణ! ● వీర్లపల్లి శంకర్ రంజాన్‌లో సామరస్య బంధనం ● షాద్ నగర్ మిలీనియం టౌన్షిప్‌లో ఇఫ్తార్ విందుకు హాజరు ● ఇఫ్తార్ విందులో హాజరైన మహమ్మద్ అలీఖాన్ బాబర్ మున్సిపల్ వైస్ చైర్మన్ అందె మోహన్






**తొలి అక్షరం/షాద్ నగర్, మార్చి01:** సామరస్యం పెంపొందించడంలో ఇఫ్తార్ విందులు ముఖ్య పాత్ర వహిస్తాయని షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. ఆదివారం పట్టణంలోని మిలియన్ టౌన్షిప్ లో యువ నాయకులు కబీర్ తదితరులు ఇచ్చిన ఇఫ్తార్ విందు కార్యక్రమానికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, స్థానిక మున్సిపల్ వైస్ చైర్మన్ అందేమోహన్, జమృత్ ఖాన్, మహమ్మద్ ఇబ్రహీం, సాదిక్ తదితర మైనార్టీ నేతలు హాజరయ్యారు. ఈ సందర్భంగా మైనార్టీ సోదరులతో ఇఫ్తార్ విందులో ఒకరికి ఒకరు ఖర్జూర పండ్లు తినిపించి ఉపవాస దీక్షను విరమింప చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ముస్లింలకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని అన్నారు. రంజాన్ మాసం శాంతి, సహనం, సేవాభావాలకు ప్రతీకగా నిలుస్తుందన్నారు. సమాజంలో సౌభ్రాతృత్వం, సామరస్యం పెపొందించడంలో ఇఫ్తార్ విందులు ముఖ్య పాత్ర పోషిస్తాయన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎల్ల ప్పుడూ లౌకికవాదం, సామాజిక న్యాయం, సమానత్వానికి కట్టుబడి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు మైనార్టీ నాయకులు హాజరయ్యారు.

# భక్తి, భావోద్వేగం, సంగీత సమన్వయంతో ప్రేక్షకులను మంత్రముగ్ధుల్ని చేసిన ప్రదర్శన

● పరిగి బ్రహ్మోత్సవాల్లో భక్తిరస విహారం





**తొలి అక్షరం/షాద్ నగర్, మార్చి01:** శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా పరిగి పట్టణంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను విశేషంగా అలరించాయి.శనివారం రాత్రి 8 గంటల 45 నిమిషాలకు ప్రారంభమైన కార్యక్రమంలో అనంత సాహిత్య సంస్కృతిక సంస్థ వికారాబాద్ వారి ఆధ్వర్యంలో "శ్రీరామ దర్శనం" పద్యనాటకం ఘనంగా ప్రదర్శించబడింది.శ్రీ దోరవేటి రచన, దర్శకత్వంలో రూపొందిన ఈ నాటకానికి శ్రీ ఆశీర్వాదం పర్యవేక్షణ అందించారు.శ్రీరాముడి పాత్రలో నటించిన పసుల హనుమంతు తన అద్భుత అభినయంతో ప్రేక్షకులను భక్తి భావంలో ముంచెత్తారు.పాత్రను జీవించినట్టుగా ఆయన ప్రదర్శనకు సభికుల నుంచి ఘన అభినందనలు లభించాయి.ఈ నాటకాన్ని వీక్షించిన షాద్‌నగర్‌కు చెందిన ప్రముఖ రంగస్థల కళాకారుడు రమేష్ విశ్వకర్మ, పసుల హనుమంతును శాలువాతో సత్కరించి అభినందించారు.నాటకంలోని ప్రతి నటుడు తన పాత్రకు న్యాయం చేయగా, ప్రేక్షకుల కరతాళ ధ్వనులతో ఆడిటోరియం మారుమ్రోగింది."జై శ్రీరామ్" నినాదాలతో సభావేదిక అంతా భక్తిమయ వాతావరణాన్ని సంతరించుకుంది.సంగీత సహకారంగా కీబోర్డుపై భూత్పూర్ శంకర్ స్వరాలు అందించగా, తబలాపై దండు వెంకటేశం లయబద్ధంగా తోడ్పాటును అందించారు.

## హ్యాట్రిక్ విజేత అజయ సారధికి ఘన సన్మానం

**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో మార్చి 01:** పురపాలక సంఘం పాలకమండలిలో హ్యాట్రిక్ విజయం సాధించిన అజయ్ సారధిని ఘనంగా సన్మానించారు. ఇటీవల పురపాలక సంఘానికి జరిగిన ఎన్నికల్లో భారతీయ కమ్యూనిస్టు పార్టీ నాయకుడు, మూడు పర్యాయాలు మానుకోట పురపాలక సంఘ ఎన్నికల్లో హ్యాట్రిక్ విజయం సాధించిన బి అజయ్ సారధిని శ్రీనివాస్ సెంటర్ టిఫిన్ సెంటర్ యజమానులు ఆదివారం ఘనంగా సన్మానించారు. వారితోపాటు భారత కమ్యూనిస్టు పార్టీ తరపున గెలుపొందిన 18 వార్డ్ కౌన్సిలర్ రేష పల్లి నవీన్, 25 వార్డుల్లో గెలుపొందిన నర్రా సంధ్య శ్రావణ్ లను పూలదండలు వేసి శాలువాలతో ఘనముగా సన్మానించారు.

## నూతన గృహప్రవేశ శుభకర్యాలలో పాల్గొన్న ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి



**తొలి అక్షరం/షాద్ నగర్,మార్చి 01:** షాద్ నగర్ నియోజకవర్గం లోని మోత్కూలగూడ, మొదల్లగూడ గ్రామాల్లో జరిగిన నూతన గృహప్రవేశ శుభకార్యాలకు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి హాజరై శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ప్రజాప్రతినిధులు కాట్న రవీందర్,ప్రవీణ్ రెడ్డి,మొదల్లగూడ సర్పంచ్ పెండ్యాల అరుణ రాజు,ఈదులపల్లి సర్పంచ్ సులోచన గణేష్ గౌడ్,మోత్కూలగూడ మాజీ సర్పంచ్ నర్సిమ,మరియు శ్రీనివాస్ రెడ్డి,జయరాం గౌడ్ అన్వర్,అభాస్,రాంచెంద్రయ్య,ఆంజనేయులు గౌడ్,రమేష్ గౌడ్,శ్రీను,మురళి గౌడ్,దినేష్ సాగర్,చీకుర్తి గణేష్,నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## మిలీనియం టౌన్‌షిప్‌లో షాద్‌నగర్ డిసిపి కార్యాలయం ప్రారంభం

**నేటి నుంచే ప్రజలకు అందుబాటులో డీసీపీ శిరీష రాఘవేందర్**




**తొలి అక్షరం/షాద్ నగర్,మార్చి01:** షాద్‌నగర్ పట్టణ పరిధిలోని మిలీనియం టౌన్‌షిప్‌లో కొత్తగా ఏర్పాటు చేసిన డీసీపీ కార్యాలయం నేటి నుండి ప్రజలకు అందుబాటులోకి వచ్చింది. షాద్‌నగర్ నుండి లింగారెడ్డిగూడెం వెళ్లే ప్రధాన రహదారి పక్కన ఈ కార్యాలయం ఏర్పాటు చేయడం జరిగింది.డీసీపీ శిరీష రాఘవేందర్ ఇకపై మిలీనియం టౌన్‌షిప్‌లోని కార్యాలయంలోనే విధులు నిర్వహించనున్నారు. ప్రజల సమస్యలు, ఫిర్యాదులు స్వీకరించేందుకు కార్యాలయం పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉందని పోలీస్ ఉన్నతాధికారులు తెలిపారు.నేటి నుండి డిసిపి కార్యాలయంలో అందుబాటులో ఉంటారని వెల్లడించారు. ప్రజలు తమ సమస్యలను నేరుగా డీసీపీ కార్యాలయానికి వచ్చి తెలియజేయవచ్చని అధికారులు సూచించారు.ఈ కార్యాలయం ప్రారంభంతో షాద్‌నగర్ ప్రాంతంలో పోలీస్ పరిపాలన మరింత వేగవంతం అవుతుందని, ప్రజలకు త్వరితగతిన సేవలు అందించడంలో ఇది సహాయపడుతుందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## తీపి జ్ఞాపకాలు మరువలేనివి

**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో మార్చి 01:** పాఠశాలలో విద్యనిభ్యసించిన తీపి జ్ఞాపకాలు మరువ లేనివని ఉపాధ్యాయులు రామసహాయం శ్రీధర్ రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని కంబాలపల్లి ప్రాథమికోన్నత పాఠశాల లలో ఏర్పాటు చేసిన 2007బి2008 పదవ తరగతి బ్యాచ్ పాఠశాల పూర్వ విద్యార్థులు రూ.. 17000 విలువైన ఛార్జింగ్ మైక్ ను తమ గుర్తుగా ఇచ్చినట్లు పాఠశాల పూర్వ విద్యార్ధి ఉపాధ్యాయులు రామసహాయం శ్రీధర్ రెడ్డి తెలిపారు. పాఠశాల అభివృద్ధి కి పూర్వ విద్యార్థుల సహకారం అందించడం అభినందనీయము అన్నారు. పాఠశాల అభివృద్ధి కి పూర్వ విద్యార్థులు ముందుకు రావాలన్నారు. ఉపాధ్యాయులు కాసం శ్రీనివాసరావు విద్యార్థులు సురకంటి శ్రీకాంత్ సాబాది శ్రీకాంత్ , రవీందర్ మహేందర్ నవీన్. యాక స్వామి సునీత సరస్వతి ఉపాధ్యాయులు రమేష్ బాబు వీరయ్య లక్ష్మయ్య సునీత కళ్యాణి రవీందర్ లు పాల్గొన్నారు.



